# పల్లె పల్లెనా ప్రచార హోరు

### ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు, కుటుంబ సభ్యుల విస్తృత పర్యటన

- కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థన
- బ్రహ్మరథం పడుతున్న జనం
- జోరుగా చేరికలు.. పెరుగుతున్న మద్దతు

**ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో** శనివారం బీఆర్ఎస్ అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, నడిపెల్లి దివాకర్‌రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులు జోరుగా ప్రచారం నిర్వహించారు. పల్లెలు, పట్టణాల్లో కలియదిరుగగా.. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సభలు, సమావేశాలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టో గురించి అవగాహన కల్పిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ పదేళ్లలో సర్కారు చేపట్టిన ప్రగతిని చూసి ఓటేయాలని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ఒరిగేదేముండదని వివరిస్తూ చైతన్యపరిచారు. ఇక పలుచోట్ల ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు భారీగా బీఆర్ఎస్‌లో చేరారు.



భీమారం : నా ఓటు నీకే వేస్తా అంటూ విప్ సుమన్‌కు చెబుతున్న వృద్ధుడు



నస్పూర్ తాళ్లపల్లి పునరావాసకాలనీలో మ్యానిఫెస్టో అందిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



సిర్పూర్‌లో కోనప్పకు పూల దండ వేసి స్వాగతిస్తున్న మహిళలు



భీమారం : నర్సింగాపూర్‌లో రైతు నీలాల తిరుపతి బహూకరించిన నాగలితో విప్ సుమన్



భీమారం : దాంపూర్‌లో నిర్వహించిన సమావేశానికి తరలివచ్చిన మహిళలు



ఆసిఫాబాద్ : మిర్చీలు వేస్తూ ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ : ఎమ్మెల్యే ఆత్రం సక్కు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అడ దస్నాపూర్ గ్రామస్తులు



చెన్నూర్‌లో ఇంటింటా నాయకుల ప్రచారం



చింతలమానేపల్లి లో ఎడ్ల బండితో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మంచిర్యాల : వాటర్ ట్యాంక్ ఏరియాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కోడలు ఉదయశ్రీ



రెబ్బెన : గోలేటి పోచమ్మ ఆలయం లో కోవ లక్ష్మి గెలవాలని పూజలు